# గ్రామ పంచాయితి తొలి సమావేశం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆహ్వానం.

కల్హే ర్. 21. డిసెంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్, పి ఆర్ ఆర్ డి., హైదరాబాద్ వారి నోటిఫికేషన్ సంఖ్య సిపిర్రె/జి 2/ఎలక్స్/7/2025, తేదీ: 17-12-2025 లోని ఉత్తర్వుల మేరకు -గ్రామ పంచాయితీకి తేదీ:22-12-2025 రోజున జరిగిన గ్రామ పంచాయితీలకు 2వ సాధారణ ఎన్నికలలో ఎన్నికైన **గౌరవ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు గ్రామ పంచాయతీ తొలి సమావేశం తేదీ 22-12-2025 సమయం: 10 ఉదయం. స్థలం: కల్హే ర్. గ్రామ పంచాయితీ కార్యాలయంలో** ఆవరణలో నిర్వహించబడును. ఇట్టి సమావేశంలో నూతనంగా ఎన్నికైన గౌరవ సర్పంచ్. కోడి గంగారం. మరియు వార్డు సభ్యులు భారత రాజ్యాంగానికి విధేయతతో తమ విధులను నిష్టగా నిర్వహించుటకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కావున, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు. సీనియర్ సిటిజన్స్ మరియు హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.








# మద్యం అమ్మకాలకు ఎన్నికల కిక్కు

**93.69 కోట్ల మద్యం అమ్మకాలు**

**రోజుకు సగటున ఐదు కోట్ల మద్యం స్వాహా**

**జిల్లాలో 271 కేసులు**

**37.89 కోట్ల మద్యం సీజ్**

**కొత్త సంవత్సరం వస్తుండడంతో మరింత జోష్**

**మద్యం వ్యాపారులకు పండుగే పండుగ**

సిద్దిపేట జిల్లాలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. పల్లె పల్లెల్లో మద్యం ఏరులై పారింది. కొన్ని గ్రామాల్లో ఇంటింటికి మద్యం ఉచితంగా సరఫరా జరిగింది. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఎన్నిక కావడానికి జరిగిన వేలాది చర్చలు, సమావేశాలు, సెటిల్మెంట్లు, బుజ్జగింపుల పర్వాలలో మద్యం విందులు అనివార్యమయ్యాయి. సాధారణంగా సగటున జిల్లాలో రెండు కోట్ల రూపాయల మద్యం తాగేస్తుండగా ఎన్నికల నేపథ్యంలో రెండింతల మద్యం తాగేశారు. మద్యం జోరు ముందు కేసులు కూడా నిలబడలేదు. మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు కళకళలాడాయి. కొత్త సంవత్సరం 2026 సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం అమ్మకాలకు మరింత జోష్ వచ్చే అవకాశం ఉంది.

## ఉపసర్పంచ్ పదవి కీ. ఇద్దరు అభ్యర్థులు.? ఒకరికి రెండు సంవత్సరాలు!ఒకరికి మూడు సంవత్సరాలు ఉప సర్పంచ్ బాధ్యతలు .



కల్హేర్. 21. డిసెంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండలం కల్హే ర్ కేంద్రంలో ఉప సర్పంచ్ బాధ్యతలు నిర్వహించడానికి జరిగిన కసరత్తులో సంయుక్త ఒప్పందం ఒప్పందాల ద్వారా.సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అభ్యర్థి నరాలు తెగి ఉత్కంఠలో పోరులో సంయుక్త రాజీ మార్గం ద్వారా. నవయుకులైన పెరుమాళ్ళ మహేష్ కు మొదటి రెండు సంవత్సరాలు ఉప సర్పంచ్ పదవి బాధ్యతలు నిర్వహిస్తారు తదుపరి పిట్ల శంకర్ ఉపసర్పంచ్ బాధ్యతలను మూడు సంవత్సరాలు నిర్వహిస్తారని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయోధ్య చేసినట్లు అభ్యర్థులు తెలిపారు ఏది ఏమైనా అనుభవం రావాలంటే ప్రజా పాలన వైపు అడుగులు వేస్తూ ప్రజల మనసులను దోచుకోవాలని ఉపసర్పంచ్ అభ్యర్థులుగా ఎన్నికైన యువకులు ఆరాటపడుతున్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయమా.. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసా..?

### తిమ్మాపూర్‌లో నిబంధనలకు తూట్లు - పట్టించుకోని అధికారులు





శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 21: శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలా మార్చారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఆస్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనానికి బిఆర్ఎస్ పార్టీ రంగులు వేయడం చర్చనీయాంశంగా మారింది, అధికారిక నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం గ్రామ ప్రజలందరికీ సంబంధించినదని, అక్కడ ప్రభుత్వ పనులు మాత్రమే జరగాలని,రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు వేయడం తగదని స్థానికులు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై అధికారులకు స్పందించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు,పంచాయతీ కార్యాలయాన్ని రాజకీయ రహితంగా ఉంచాలని,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో పొగమంచు నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

### వాహనాలను నెమ్మదిగా నడిపి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలి

### జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 21: జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు వాతావరణంలో దట్టమైన పొగమంచు ఏర్పడుతున్న నేపథ్యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. పొగమంచు తీవ్రత పెరగడం వల్ల రాత్రి మరియు తెల్లవారుజామున రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు స్పష్టంగా కనిపించక రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. అందువల్ల అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు చేయకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అత్యవసరంగా ప్రయాణించాల్సి వచ్చినప్పుడు వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలని సూచించారు. తక్కువ వీక్షణ సామర్థ్యం కారణంగా మలుపులు, ఇతర వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరగవచ్చని పేర్కొన్నారు. ఈ సమయంలో హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వినియోగించాలని సూచించారు. ప్రయాణానికి ముందు వాహనాల స్థితిని తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మిక ఓవర్‌టేక్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రతి వాహనదారుడు తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# అదాలత్ తీర్పుకు లేదు అప్పీలు.. కక్షిదారులకు మేలు

### జూనియర్ సివిల్ జడ్జ్, న్యాయమూర్తి హేమలత




నర్సాపూర్ (ప్రజాజ్యోతి) లోక్ అదాలత్ ఇచ్చే తీర్పుకు సివిల్ కోర్టు డిగ్రీతో సమానమైన గుర్తింపు ఉంటుందని, దీనిపై మళ్లీ అప్పీలుకు అవకాశం లేకుండా, కక్షిదారుల కు ఎంతో మేలు జరుగుతుందని న్యాయమూర్తి హేమలత పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ కోర్టు ప్రాంగణంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందన్నారు. క్షణికావేశంలో గొడవపడి, కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్షిదారులు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని జడ్జ్ సూచించారు. రాజీ పడటం వల్ల ఇరు వర్గాల మధ్య వైషమ్యాలు తొలిగి, ప్రేమానురాగాలతో కలిసి ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బాలిరెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాఘవేందర్, న్యాయవాదులు మధు శర్మ, స్వరూప రాణి, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, రవి, ఆరిఫ్, స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, కోర్టు సూపరింటెంట్ సూర్యప్రకాష్, బ్యాంక్ అధికారులు హరినాథ్, జితేంద్ర సింగ్, వసంతరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిఫ్ కోర్టు పరిధిలో జాతీయ లోక్ అద్దాలత్. 316 కేసులు పరిష్కారం

### న్యాయమూర్తి మందాని శ్రీధర్




కల్హేర్. 21 డిసెంబర్ ప్రజా జ్యోతి నారాయణఖేడ్ మున్సిఫ్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్లో 316 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి మంథని శ్రీధర్ తెలిపారు. కోర్టు పరిధి మండలాలకు సంబంధించిన పెండింగ్ కేసుల్లో రాజీకి వచ్చిన కక్షిదారుల కేసుల పూర్వాపరాలు పరిశీలించి రాజీమార్గంతో పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇందులో న్యాయవాదులు, కోర్టు, సిబ్బంది.పోలీసు సిబ్బంది, పరిష్కార సమస్యల కొరకు వచ్చిన కక్షిదారులు తదిత రులు లోకతాల సమస్య పరిష్కారం విభాగం వారు స్థానిక పోలీసులు పాల్గొన్నారు..